
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
బుధవారం 14 ఫిబ్రవరి 2024


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

# అక్రమ మైనింగ్‌పై... ఉక్కుపాదం..!

## : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో అక్రమ మైనింగ్ పై ఉక్కు పాదం మోపాలని, నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ జరుగుతున్న క్వారీలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.మంగళవారం మంత్రి జిల్లా కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

- ప్రభుత్వ భూములు, జల వనరులను పరిరక్షించాలి
  రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి
- మెడికల్ కళాశాల భవన నిర్మాణాలు పూర్తి చేయాలి
  సబ్ సెంటర్స్ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి
- ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య సేవలు అందించాలి.






వివరాలు 2లో

## మాదక ద్రవ్యాలపై... పకడ్బందీ చర్యలు

- డ్రగ్స్ కదలిక కనిపిస్తే సమాచారం అందించాలి.
- యాంటీ డ్రగ్స్ ను అంతం చెయ్యాలి.
- గంజాయి, డ్రగ్స్ లాంటివి అమ్మకుండా చర్యలు
- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదు.





వివరాలు 2లో

## ఘనంగా... ఎల్లమ్మ బోనాలు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: మండలంలోని ఉత్తూలూరు గ్రామంలో రేణుక ఎల్లమ్మ అలయ నాల్గవ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరిపించారు. మహిళలు ఇంటింటి నుంచి బోనాలను ఊరేగింపుగా డప్పు వాయిద్యాలు నడుమ శివసత్తుల నృత్యాలతో ఆలయానికి తీసుకువెళ్లారు. ఆలయం వద్ద ప్రదక్షిణ నిర్వహించి అమ్మవారికి బోనాలు ఒడిబియ్యం సమర్పించారు.

## దళిత విలేకరిపై.. మట్టి మాఫియా దాడి

- అక్రమ మట్టి తరలింపు వార్త రాసిన విలేకరిపై విచక్షణారహితంగా దాడి
- దాడి చేసి మంచినీళ్లు ఇవ్వని పైశాచికత్వం
- చిత్రహింసలు పెట్టిన మట్టి మాఫియా గ్యాంగ్



వివరాలు 8లో

## గ్రామ పంచాయితిని సందర్శించిన : అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా చేర్యాల మండలములోని దానంపల్లి గ్రామాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్







వివరాలు 2లో

# అక్రమ మైనింగ్‌పై... ఉక్కుపాదం..!





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్రమ మైనింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖలు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ మైనింగ్ ను అరికట్టాలని ఆదేశించారు. ఇప్పటివరకు సేకరించిన వివరాలు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ శాఖ దన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా క్షేత్రస్థాయిలో పరిరక్షించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములు కాపాడాలన్నారు.జల వనరులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. అక్రమ మైనింగ్, ప్రభుత్వ భూములు,వాటర్ బాడీస్ ఆక్రమణలను అరికట్టడంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలన్నారు.జోగిపేట -అకోలా జాతీయ రహదారి 161 పై చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, అండర్ పాస్ లు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రతా చర్యలు కచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టి, ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించారు.

ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలు ఉన్నాయన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది
ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.మెడికల్ కళాశాల భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని, సబ్ సెంటర్ల భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అదనపు ఎస్పి అశోక్, ఆయా శాఖల అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై... పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



మొదటిపేజీ తరువాయి...

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ జిల్లాలో గుడుంబా, గంజాయి, డ్రగ్స్ ఇతరత్రా మత్తు పదార్థాలు వాడకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వీటి సరఫరా, వినియోగాన్ని పూర్తిగా రూపుమాపాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సిపి అనూరాధ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పరివర్తన కార్యక్రమం జిల్లాలో అమలు ప్రక్రియ గూర్చి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని నిరోధానికి మరింత పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.

విద్యార్థులను డ్రగ్స్ కి బానిస కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూడాలని సూచించారు.ప్రతి ఒక్కరు విధిగా మాదకద్రవ్యాల మహమ్మారిపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల ప్రిన్సిపళ్లు, అధ్యాపకులు కనీసం 2,3 కలిసి యాంటీ డ్రగ్ కమిటీలుగా ఏర్పడాలని , ఈ కమిటీలు డ్రగ్స్ సరఫరా, నియంత్రణపై దృష్టితో పాటు అవగాహన కల్పించాలని, ఎవరైనా మత్తు పదార్థాలు సేవించినట్లు, సరఫరా చేసినట్లు తెలిస్తే వెంటనే, ఈ కమిటీలు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యాసంస్థల సమీపంలో మాదకద్రవ్యాల సరఫరాపై, యాజమాన్యాలు బాధ్యత వహించాలని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ, మండల కార్యాలయల, పాఠశాల, కళశాలలో గోడ పత్రికలు అంటించి ఎక్కడైన డ్రగ్స్ కదలిక కనిపిస్తే సమాచారం అందించడానికి కమిషనరేట్ ఓక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయ్యాలని సిపి అనురాధ కు తెలిపారు. మద్యపానానికి బానిసలు కాకుండా ప్రస్తుతానికి జిల్లాలో ఉన్న డి-అడిక్షన్ సెంటర్లను ప్రారంభించాలని డీడబ్ల్యూవో కి తెలిపారు. యాంటి రాగింగ్ ఎలాగైతే అంతం చేశామో యాంటి డ్రగ్స్ ను కూడా అంతం చెయ్యాలనీ అన్నారు. మెడికల్ దుకాణాలలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి స్లీపింగ్ టాబ్లెట్స్ అమ్మకుండా గట్టి చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ లాంటివి అమ్మడం, సరఫరా చేసే వాళ్ళలో భయం కలిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. అనంతరం సిపి మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల సరఫరా చాలా తక్కువ గానే ఉందనీ, కాని ఇప్పటినుంచే పూర్తిగా అంతం చేసేలా చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఎక్కువగా బీహార్, ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన వలస కూలీలు మాత్రమే తక్కువ మోతాదులో తీసుకొస్తున్నారని సమాచారనీ ఉందన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ గంజాయి లేయర్లతో కూడిన చాక్లెట్లు అమ్మకం ద్వారా వాటిని విద్యార్థులు తీని ఆ చాక్లెట్లకు బానిస అవుతున్నారనీ అన్నారు. జిల్లాలో పాన్ షాప్, బార్స్ కోన్ని ప్రదేశాలపై ముందస్తు చర్యల ద్వారా మారకద్రవ్యాల సరఫరా పై ప్రత్యేక నిఘా పెంచామని వెల్లడించారు. గంజాయి రవాణా హుస్నాబాద్, అక్కన్నపేట్, కోహెడ మండలాల్లో అక్కడక్కడ వినిపిస్తున్నాయనీ, అక్కడ కూడా పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల గూర్చి ఎలాంటి సమాచారం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. అనంతరం డ్రగ్ ఈజ్ బిగ్ మరియు సే గుడ్ బాయ్ డ్రగ్స్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెంట్ శ్రీనివాసమూర్తి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వినయ్ సుస్మిత, డీఎఫ్ఓ శ్రీనివాస్, డిడబ్ల్యుఓ రామ్ గోపాల్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట్ గజ్వేల్ ఆర్డీవోలు రమేష్ బాబు బన్సీలాల్, డిఎం-ఎచ్ఓ కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితిని సందర్శించిన

## : అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మంగళవారం రోజున సందర్శనలో భాగంగా గ్రామంలో గల డంపింగ్ షెడ్ ను పరిశీలించి డంపింగ్ షెడ్ లో తడి చెత్త ద్వారా తయారు చేస్తున్న వర్మీ కంపోస్ట్ ఎరువును మరియు పొడి చెత్తను అమ్మడం ద్వారా గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి పెరిగిన మొక్కలను చూసి సంతోషం వ్యక్తం చేయడం జరిగింది,నర్సరీ లో పెంచుతున్న మొక్కల వివరాలు తెలుసుకొని వేసవికాలం సమీపిస్తున్నందున మొక్కల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కి తెలియజేయడం జరిగింది, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను సందర్శించి దాని యొక్క నిర్వహణ గురించి అడిగి తెలుసుకొని వేసవి కాలంలో తాగు నీటి కొరత రాకుండా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించడం జరిగింది, గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణ బాగుందని అభినందిచడం జరిగింది. అలాగే గ్రామంలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి పదవ తరగతి తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని కే.వైష్ణవి ని శాలువా కప్పి అభినందించడం జరిగింది, రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది, మరియు పాఠశాలలో గల మరుగు దొడ్ల నిర్వాహణ బాగుందని గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రశంసించడం జరిగింది, పాఠశాల ప్రక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాలను సందర్శించి అందించే పౌష్టికాహారం గురించి తెలుసుకోవడం జరిగింది.గ్రామ పంచాయతీ పని తీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం. డి. మహబూబ్ అలీ, పంచాయతీ కార్యదర్శి తరిగొప్పుల రాజు లను అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి ,నియోజక వర్గ ప్రత్యేక అధికారి శ్రీరామ్ రెడ్డి, సి.ఎచ్. గిరిధర్, మిషన్ భగీరథ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ యాదవ్, పి.దివ్య, సిద్దిపేట డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్ రెడ్డి, ఏ. పి. ఓ. మనీజుల రెడ్డి, మండల స్థాయి అధికారులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కుంగ్ ఫు ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ సాధించిన ప్రతిభ హై స్కూల్



జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం కేంద్రానికి చెందిన ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు కుంగ్ ఫు ఇంటర్నేషనల్ చంపియన్షిప్ సాధించారు. ఈ మేరకు రాజధాని నగరమైన హైదరాబాద్లో ఎల్బీనగర్ లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన థర్డ్ ఇంటర్నేషనల్ కుంగ్ ఫు పోటీల్లో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు లోహిత్ కుమార్ ,లాస్య, అక్షయ, ప్రశాంత్ లు వివిధ విభాగాల్లో మార్షల్ ఆర్ట్స్ కు సంబంధించిన కళా నైపుణ్యాలతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ సాధించారని ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ తెలిపారు. మాస్టర్ బెస్త నరేష్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన నిర్వహించి డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచి గ్రాండ్ మాస్టర్ డి కంటేశ్వర్, నరేష్ చేతుల మీదుగా విజేతలుగా నిలిచిన ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు ఛాంపియన్షిప్ ను, మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందుకున్నారు. ఇంటర్నేషనల్ లెవెల్ లో మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు పోటీల్లో విజేతలు గాని ఇచ్చిన లాస్య లోహిత్ అక్షయ ప్రశాంత్ లను ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడం ఆనందంగా ఉందంటూ అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు.

# కొమురవెల్లిలో ఏటీఎం సేవలు కరువు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొమురవెల్లి మండల కేంద్రంలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నిత్యం వేలాది భక్తులతో రద్దీగా ఉంటుంది భక్తులు అవసరపడే పూజా సామాగ్రి హోటల్స్ మరియు వసతి గృహాలు తినుబండారాల విక్రయాలకు నగదు రూపకంగా ఇవ్వాల్సి ఉంటుంది ఫోన్ పే గూగుల్ పే మరియు ఇతర ప్రైవేటు సేవలు ఇంటర్నెట్ సమస్యల వల్ల జాతర బ్రహ్మోత్సవ సమయంలో పనిచేయకపోవడంతో ఏటీఎం ద్వారా నగదు తీయడానికి జాతర నుండి పది కిలోమీటర్ల వరకు ఏటీఎం లేనందున జాతరలో ఉన్న కొంతమంది ఇది అదునుగా చెసుకొని భక్తులకు వెయ్యి రూపాయలు నగదు ఈస్తే 50 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. ఇది ఒక వ్యాపారంగా మారింది మరియు మండల కేంద్రంగా ఉన్నందున సుమారు పది గ్రామాల ప్రజలు బ్యాంకు ఎంపిడిఓ, ఎంఆర్ఓ మరియు పోలీస్ స్టేషన్ ప్రభుత్వం కార్యాలయాలకు వారి అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి రావలసింది ఉంటుంది చుట్టుపక్కల పది గ్రామాల ప్రజలకు ఒక్కటే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కొమురవెల్లి మండల కేంద్రంలో కలదు ఈ బ్యాంకు ఏటియం సౌకర్యం కూడా లేదు ప్రజలు నగదు కొరకు బ్యాంకు ముందు బారులు తీస్తున్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమంలో ఇంతవరకు ఈ విషయాన్ని ఆలయ అధికారులు మరియు ఇప్పటివరకు కొనసాగిన పాలకమండలి సభ్యులు చేర్చకపోవడం గమనార్హం ఇప్పటికైనా భక్తులకు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సౌకర్యార్థం మరొక బ్యాంకును ఏటీఎం సదుపాయాన్ని కల్పించాలని భక్తులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మెట్రోరైలును మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడిగించాలి

**–బీజేపీ నాయకులు పులిమామిడి రాజు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కమిటీ మరియు వివిధ నియోజకవర్గ ఇంచార్జిలు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారి ఆధ్వర్యంలో మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు మెట్రోరైలు పొడిగించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమన్ని ఉద్దేశించి సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి పులిమామిడి రాజుగారు మాట్లాడుతూ నిత్యం సంగారెడ్డి ప్రాంతం నుండి ప్రజలు ఉద్యోగలు దినసారి కూలిలు హైదరాబాద్ లాంటి పట్టణ ప్రాంతీలకి నిరంతరం ప్రయాణం కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైలును మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడిగించాలని తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెట్రో రైలు ధర్నాలో రఘునందన్ రావ్, సంగప్ప, పంజా విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, డి.సుధాకర్, రాజు గౌడ్, అదెల్లి రవీందర్, పాపన్న, శ్రీనివాస్, ఎంపీటీసీ ప్రభాకర్, తిర్మల్, నక్కల శ్రీనివాస్, బొట్టు వెంకన్న, మాణికరావు, కె.రాజశేఖర్ రెడ్డి, తోట చంద్రశేఖర్, మందుల నాగరాజు, కసిని వాసు, పవన్, రాకేష్, శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మ్యాజిక్ స్పోర్ట్స్ సంస్థ ద్వారా విద్యార్థులకు ఆట వస్తువులు

**–డి.అంజయ్యా, మండల విద్యాధికారి**



సదాశివాపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల చందాపూర్ లో మ్యాజిక్ స్పోర్ట్స్ సంస్థ వారు విద్యార్థులకు ఆటవస్తువులు అందజేశారు. విద్యార్థులు ఆటవస్తువులను ఉపయోగించుకొని శారీర దారుఢ్యం ఏర్పరుచుకొని ఆటలలో, విద్యలో రాణించాలని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. ఆటవస్తువులు అందజేసిన మ్యాజిక్ సంస్థ వారికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నోడల్ అధికారి రుద్రప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, మ్యాజిక్ స్పోర్ట్స్ సంస్థ వారు అమిత్ రాజ్, రాజశేఖర్,సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బందారం పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాల దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధన నిర్వహించారు ప్రధానోపాధ్యాయులుగా అనిల్ కుమార్ డీఈఓ గా హారిక ఎంఈఓ గా అనూష ఉపాధ్యాయులుగా విద్యా బోధన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వంగ మహేందర్ రెడ్డి హాజరై ఉత్తమ విద్యాఅందించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు అనంతరం పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించారు సందర్భంగా విద్యార్థులు మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిమ్మ వెంకట్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సర్సారెడ్డి భాగ్యలక్ష్మి ప్రభాకర్ సత్యనారాయణ సుభాషిని బాబు విద్యార్థులు పాల్గొన్నారు

# సిరిసిల్ల గండ్ల పాఠశాలలో అక్షరాభ్యాసం



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిరిసిన గండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పెద్ది విట్టల్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు సరస్వతి దేవాలయం వద్ద అక్షరాభ్యాసం నిర్వహించారు 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు పంపిణీ చేశారు కార్యక్రమం నిర్వాహకులు ఎస్ఎంసి చైర్మన్ ఎల్లూరి కనకయ్య సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కుంగ్ ఫు ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ సాధించిన ప్రతిభ హై స్కూల్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం కేంద్రానికి చెందిన ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు కుంగ్ ఫు ఇంటర్నేషనల్ చంపియన్షిప్ సాధించారు. ఈ మేరకు రాజధాని నగరమైన హైదరాబాద్లో ఎల్బీనగర్ లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన థర్డ్ ఇంటర్నేషనల్ కుంగ్ ఫు పోటీల్లో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు లోహిత్ కుమార్ ,లాస్య, అక్షయ, ప్రశాంత్ లు వివిధ విభాగాల్లో మార్షల్ ఆర్ట్స్ కు సంబంధించిన కళా నైపుణ్యాలతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ సాధించారని ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ తెలిపారు. మాస్టర్ బెస్త నరేష్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన నిర్వహించి డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచి గ్రాండ్ మాస్టర్ డి కంటేశ్వర్, నరేష్ చేతుల మీదుగా విజేతలుగా నిలిచిన ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు ఛాంపియన్షిప్ ను, మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందుకున్నారు. ఇంటర్నేషనల్ లెవెల్ లో మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు పోటీల్లో విజేతలు గాని ఇచ్చిన లాస్య లోహిత్ అక్షయ ప్రశాంత్ లను ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడం ఆనందంగా ఉందంటూ అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు.

# రోడ్డు నిబంధనల గురించి అవగాహన

## కల్పించిన సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ

- మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్ట ప్రకారం నేరం.
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి





సిద్దిపేట ప్రతినిధి,మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు హెల్మెట్ సీటు బెల్టు తదితర అంశాలపై ట్రాఫిక్ సి ఐ రామకృష్ణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, కవిత మంగళవారం రోజున జిల్లా పరిధిలోని దుద్దెడ టోల్ గేట్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని అన్నారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, పాటించకుండా హెల్మెట్ పెట్టుకోకుండా, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి గులాబీ పువ్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలు పై కలెక్టర్‌కు వివరించిన కేంద్ర బృందం





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ సెక్టోరియల్ లెవల్-డి 15మంది ఉద్యోగుల బృందం జిల్లాలో పర్యటన ముగించుకుని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ తో సమావేశం అయ్యారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ కు సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ ట్రైనింగ్ కొరకు విచ్చేసిన కేంద్ర ప్రభుత్వ సెక్షన్ ఆఫీసర్స్ ఈనెల 6 నుండి 13 వరకు బృందం జిల్లాలో పర్యటించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పీఎం పోషణ అభియాన్ మరియు తదితర పథకాల అమలు ప్రతి ఇంటికి తాగునీరు, గ్రామ పంచాయతీల విధులు, పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అభివృద్ధి పథకాల గుర్చి కలెక్టర్ కి బృందం తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో సమర్థవంతంగా అమలులో జిల్లాలో ఆదర్శనీయమని సెక్షన్ ఆఫీసర్స్ కొనియాడారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డిఆర్డిఎ పీడి జయదేవ్ ఆర్య, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధిసంస్థలో శిక్షణ పొందుతున్న 15 మంది సెక్షన్ అధికారులు తదితరులు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ సాయి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 5 హై టెన్షన్ రోడ్ లో సుమారు 45.00 లక్షాలతో సీసీ రోడ్ పనులకు కొబ్బరికయ కొట్టి ప్రారంభించిన కార్పొరేటర్.సుమారు 12 మీటర్ల రోడ్ వేసి రానూపోనూ అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న అందరికి కూడా ఎంతగానో లాభదాయకంగా ఉంటుంది అని కావున మీకు ఎంతగానో కృతజ్ఞత వందనాలు అని స్థానిక కాలనీ వాసులు,మహిళలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించడం జరిగింది.వారితో కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,వెంకటేశ్వర్లు,యుది రెడ్డి,వీరాంజనేయులు,నాగి రెడ్డి,మణయ్య,రాజు,పూజిత,లక్ష్మమ్మ,సీఎం మల్లేష్,చాకలి నర్సింహా తదితరులు.



## ఘనంగా శ్రీ వాగ్దేవి హై స్కూల్ ఫుడ్ ఫెస్టివల్



జిన్నారం మేజర్ న్యూస్:ఆహా ఏమి రుచి అనరా మైమరచి అనే సినిమా పాటను మైమరిపించే విధంగా పలు రకాల వంటకాలను విద్యార్థుల తల్లిదండ్రులు తయారు చేసిన బొల్లారం లోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ లో ప్రదర్శించారు.మంగళవారం శ్రీ వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ రకాల ఆధునిక, సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉదయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నారు.జంక్ ఫుడ్ తో పోషకాలు ఉన్న ఆహారాన్ని మరిచిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ, ఆర్గానిక్ ఫుడ్ వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకే ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయ బృందంతో పాటు పలు ప్రైవేట్ స్కూళ్ల కరస్పాండెంట్ లు హాజరయ్యారు.



## కెసిఆర్ సభకి బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



కొండపాక మేజర్ న్యూస్ : నల్గొండలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించే భారీ బహిరంగ సభకు కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ దుర్గయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కృష్ణ జలాలపై నీటి హక్కు లు కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం పట్ల అందుకు నిరసనగా కేసీఆర్ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు నీటి సంపద హక్కులను కాపాడుకోవడానికి కెసిఆర్ ఉద్యమం చేపట్టారని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కనకయ్య శ్రీనివాస్ సీనియర్ నాయకులు నాగరాజు ఐలయ్య భాస్కర్ రాజిరెడ్డి వెంకటేశం రామసామి రాజు కాకయ రాకేష్ సంతోష్ తదితరులు ఉన్నారు

## బీసీ కాలనీ అభివృద్ధే తమద్యేయం

### బీసీ కాలనీలొ పర్యటించిన జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బీసీ కాలనీ అభివృద్ధే తమ ధ్యేయమని జిన్నారం మాజీ జడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం బీసీ కాలనీలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో పర్యటిస్తూ అక్కడ నెలకొన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,రోడ్లు, మిషన్ భగీరథ నీళ్లు రానున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్ప యాదవ్, పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి అత్యంత ఉన్నతమైనది

## వైద్య విద్యార్థులు మంచి డాక్టర్లుగా ఎదిగి ప్రజలకు సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ వైద్య వృత్తి అత్యంత ఉన్నతమైనదని, విద్యార్థులు సబ్జెక్ట్ పై పూర్తి అవగాహన కలిగేలా బాగా కష్టపడి చదివి, నైపుణ్యం గల డాక్టర్లుగా ఎదిగి ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వైద్య విద్యార్థులకు ఉద్బోధించారు.మంగళ వారం కలెక్టర్ సంగారెడ్డి మెడికల్ కళాశాల పనుల పురోగతిని, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించి పరిశీలించారు. మెడికల్ కళాశాల రెండో బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న కొత్త హాస్టల్ భవనాలు, పరిపాలన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఆయా భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి స్వాధీనం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అదేవిధంగా మెడికల్ కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కాంపౌండ్ వాల్ పూర్తి చేయాలని చెప్పారు.మెడికల్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ వృత్తి గౌరవ ప్రదమైనదని, విద్యార్థులకు సబ్జెక్టుపై పూర్తి నాలెడ్జ్ ఉన్నప్పుడే, రాబోయే రోజుల్లో డాక్టరుగా రోగుల ఆరోగ్య సమస్యలను పరిష్కరించ గలుగుతారని, అందుకు బాగా చదివి.మంచి డాక్టర్లుగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రి మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. అన్నివార్డులను,ఆపరేషన్ థియేటర్లను, ఓ పి, డయాలసిస్ సెంటర్, ఎం సి హెచ్,స్కానింగ్, రేడియాలజీవిభాగం, ల్యాబ్స్,తదితర అన్నింటిని తిరిగి చూసారు. ఆస్పత్రికి వచ్చిన పేషెంట్ తో, నవజాత పిల్లల తల్లులతో, గర్భిణులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. డయాలసిస్ సెంటర్లో నమోదైన పేషెంట్ వివరాలు పరిశీలించారు. నవజాత శిశువుల తల్లులతో కలెక్టర్ మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన వెంటనే పాలు పట్టారా అంటూ అడిగారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి పాలు పట్టాలని,తల్లి పాలతో పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.అనంతరం ఆసుపత్రికి ఇంకా ఏమైనా ఎక్విప్మెంట్ అవసరం ఉన్నట్లయితే ఆయా వివరాలతో ప్రతిపాదనలను అందించినట్లయితే మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని కలెక్టర్ ఆసుపత్రి సూపరిండెంట్ కు సూచించారు.కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్,ఆర్ అండ్ బి అధికారులు, తహశీల్దార్,తదితరులు ఉన్నారు.



# ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; నెహ్రూ యువ కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని తార ప్రభుత్వ కళాశాలలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ అధికారి కె డానియల్ మాట్లాడుతూ ఎయిడ్స్కు సంబంధించిన సమస్యలను అర్థం చేసుకోవడం, నివారించడం మరియు పరిష్కరించడంలో ఎయిడ్స్ విద్య యొక్క ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా గుర్తించబడింది. ఎయిడ్స్ విద్యను వ్యాప్తి చేయడానికి ముఖ్యమైన కారణం కళంకం మరియు వివక్షను తగ్గించడం. హెచ్ఐవి సంబంధిత కళంకం చాలా తరచుగా అజ్ఞానం, ఆగ్రహం మరియు చివరికి కోపంతో కూడి ఉంటుంది, కొన్నిసార్లు పక్షపాతం మరియు భయం యొక్క ఫలితం విపరీతంగా ఉంటుంది, హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు కాల్చివేయబడతారు, అనేక అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వారి ఇళ్లను వదిలి వెళ్ళవలసి వస్తుంది. సానుకూల వ్యక్తుల పట్ల వివక్ష చూపడం వల్ల ఎయిడ్స్ మహమ్మారి వ్యాప్తి చెందడానికి సహాయపడుతుంది – ప్రజలు హెచ్ఐవి కోసం పరీక్షించబడతారేమోనని భయపడితే, ఆపై వారు తెలియకుండానే మరొకరికి సంక్రమణను పంపే అవకాశం ఉంది. అందువల్ల హెచ్ఐవి/ఎయిడ్స్ ఉన్నవారికి లేదా అస్సలు లేని వ్యక్తులకు ఎయిడ్స్ విద్య సమానంగా ముఖ్యమైనది; తమను తాము ఎలా రక్షించుకోవాలో తెలియకపోతే దాదాపు ప్రతి ఒక్కరూ హాని కలిగి ఉంటారు.అలాగే ఎయిడ్స్ పైన అవగాహన విద్య అనేది హై రిస్క్ గ్రూప్లకు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకోని అవగాహన పర్చలి.హై రిస్క్ బిహేవియర్ గ్రూప్ కోసం సంబంధిత ఎయిడ్స్ విద్య అవగాహన మొదలైనవి ప్రభుత్వంచే విస్తృతంగా చేయబడుతున్నాయి. తమ తమ గ్రామాలలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని వారు అన్నారు. 2030 నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. గ్రామీణ యువత వీటి పైన అవగాహన నివారణ నిర్మూలన విషయాలు తెలుసుకోవాలని, ఈ మహమ్మారిని తరిమి కొట్టడం అందరి బాధ్యత అని వారన్నారు. తదనంతరం హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం లో భాగంగా యువతి యువకులకు వ్యాసరచన పోటీలు మరియు చిత్రలేఖనం, క్విజ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది ఇందులో గెలుపొందిన యువతీ యువకులకు ప్రథమ బహుమతి 900 రూపాయలు క్యాష్ ప్రైస్ , ద్వితీయ బహుమతి 650 రూపాయలు క్యాష్ ప్రైస్, తృతీయ బహుమతి 350 రూపాయలు క్యాష్ ప్రైస్ ఇవ్వడం జరిగింది, మూడు పోటీల్లో మొత్తం 9 మంది విజేతలుగా నిలిచారని ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఎస్. ఎస్. రత్న ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పీఓస్ డాక్టర్.జగదీశ్వర్, డాక్టర్. ఏ. వెంకటేశం,డాక్టర్.ఐ. క్యూఏసి. ఏ. వి శర్మ,ఐసీటీసీ కౌన్సిలర్ కె సురేష్ బాబు స్కోప్ ఎల్ డబ్ల్యూ ఎస్ నగేష్,సి.డబ్ల్యూ. సి. సభ్యులు వెంకటేశం మరియు ఎన్ వై క వాలంటరీలు సాయిరాం ,అజయ్ యాదవ్,అనిల్ రెడ్డి ,రాజు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత





పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; పటాన్ చెరు మండల పరిధి ఇస్నాపూర్ గ్రామంలోని 496 సర్వే నంబర్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు.అధికారుల సమాచారం ప్రకారం గ్రామ పరిధి 496 సర్వే నంబర్లో గత 15 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ప్లాట్ల గా విభజించి పంపిణీ చేసింది. అందులో భాగంగా అదే సర్వే నంబర్లో కొందరు స్థలాలను ఆక్రమించి అక్రమంగా నిర్మించారన్న ఆరోపణలపై సోమవారం ఆ నిర్మాణాలను తొలగించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను ఎవరైనా అక్రమనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# నల్లగొండ సభకు తరలి వెళ్లిన టీఆర్ఎస్ నాయకుడు



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్న మన నీళ్లు మన హక్కు భారీ బహిరంగ సభకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అలాగే వివిధ మండలాల నాయకులు భారీగా తరలి వెళ్లారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జెండాను ఊపి ప్రారంభించారు వెంట బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయురాలుగా వారి యొక్క విధులు నిర్వహించి వారి యొక్క అనుభవాలను సభాముఖంగా తెలియజేయడం జరిగింది. విద్యార్థులలో డీఈవోగా ఎస్, వైష్ణవి,ఎంఈఓ గా వి, పల్లవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా కె, ప్రణవి, టీచర్లుగా అఖిల్, సంజయ్, చరణ్, మనీషా, శ్రావ్య లు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో నల్గొండ సభకు తరలిన పేట బి ఆర్ ఎస్ నాయకులు




సదాశివాపేట సూర్య మేజర్ న్యూస్ : కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (కె ఆర్ యమ్ బి) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేఖ వైఖరిని ఖండిస్తూ జరిగే బహిరంగ సభకు సంగారెడ్డి శాసనసభ్యులు గౌరవ శ్రీ చింత ప్రభాకర్ అన్న గారి ఆదేశాల మేరకు సదాశివపేట మండలం నుండి ఎంపిటిసిలు తాజా మాజీ సర్పంచ్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడీల సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోళ్ల అంజనేయులు ఎంపిటిసి సునీత సుధాకర్ సొసైటీ వైస్ చైర్మన్ పాండు నాయక్ తాజా మాజీ సర్పంచ్లు సంగమేశ్వర్ కుమార్ అశోక్ మాజీ ఎంపిటిసి శివకుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరిపోద్దిన్ సంగన్న మనోహర్ మాజీ ఉపసర్పంచ్లు ప్రసాద్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్ నగేష్ కురుమ రాజశేఖర్ రెడ్డి పద్మశాలి రమేష్ నవీన్ బాపూజీ రమేష్ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్ళినారు.

# ఝరాసంగం ఎంపీడీవోగా సుధాకర్





ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగం నూతన ఎంపీడీవో గా సుధాకర్ నియమితులయ్యారు. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన సుజాత నల్గొండ జిల్లాకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో ప్రభుత్వం కొత్త ఎంపీడీవోను నియమించడం జరిగింది. కొత్త ఎంపీడీవో సుధాకర్ మంగళవారం ఝరాసంగం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు కార్యాలయ సూపరిండెంట్ మారుతి విఠోబా, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, కార్యదర్శులు శ్రీనివాస్,నాగరాజు,ధనరాజ్ తదితరులు శాలువా కప్పి సన్మానించారు.

# సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగించాలని ధర్నా

## : పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగించాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ హాజరై నారు. మెట్రో రైల్ కోసం బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తున్నట్లు చెప్పారు. దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలే కానీ చేతలు చేసేటట్టు కనబడడం లేదని హామీలే తప్ప అమలయ్య పరిస్థితి లేదని గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్న మాటలు గాలి మాటలు నీటి మూటలు తప్ప అసెంబ్లీలో మెట్రో పై సంగారెడ్డి వరకు ఊసే లేదని కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సంగప్ప సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి పుల్ మామిడి రాజు బిజెపి అధికార ప్రతినిధి రాజు గౌడ్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంఆండ్ హెచ్ఓ



ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య అధికారిని(డీఎంఅండ్ హెచ్ఓ)గాయత్రి దేవి అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆస్పత్రిలో నెలలో ఎన్ని డెలివరీలు జరిగాయని సిహెచ్ఓ సుదర్శన్ కు అడుగగా సరైన సమాధానం ఇవ్వక పోవడంతో అయన పని తీరు పై అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ఏ సమస్య పై వచ్చారని అడిగి తెలుసుకున్నారు. మహిళా ఆరోగ్య మేళా కార్యక్రమం ఏ విధంగా కొనసాగుతుందనే విషయం తెలుసుకునేందుకు రావడం జరిగిందన్నారు. ఇంకా ఆసుపత్రికి సంబంధించిన పలు సమస్యలను అమె తెలుసుకున్నారు. జిల్లాలో 246 సబ్ సెంటర్లు ఉండగా అందులో 150 ఎంఎల్ పిహెచ్ లు విధులు నిర్వహిస్తున్నారు. ఆమె వెంట స్థానిక డాక్టర్ గోపి, సిహెచ్ఓ సుదర్శన్, తదితరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత



సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణం కల్వకుంట గ్రామం నందు గల సర్వే నెంబరు 395 మరియు 396 భూమిలో అక్రమంగా ప్లాట్లు చేసి ఏర్పాటు చేసిన బేస్ మెట్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడం జరిగింది. 395 సర్వేనెంబర్ నందు గౌరవ కోర్టు ఆదేశించిన స్టేటస్కోను ధిక్కరించి కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టడం వలన ఇట్టి నిర్మాణాలు కూల్చివేయడం జరిగింది. అసైన్డ్ భూమిలో ఎవరైనా ప్లాట్లు చేసిన మరియు ఏ ఇతర కట్టడాలు జరిపిన కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడం జరిగింది. ప్లాట్లు కొనే ముందు అన్ని పేపర్స్ సరిగా పట్టా భూమి అయితేనే ప్రజలు కొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బిడెకన్నెలో ఘనంగా ఊరడమ్మకు బోనాలు ఊరేగింపు



ఝరాసంగం, మేజర్ న్యూస్ : ఝరాసంగం మండల బిడెకన్నె గ్రామంలో మంగళవారం గ్రామ దేవత ఊరడమ్మకు మహిళలు ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. గత మూడు రోజులుగా గ్రామంలో ఊరడమ్మ జాతర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. చివరి రోజున మంగళవారం ఉదయం గ్రామంలోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పోతురాజుల నృత్యాలు, డప్పు చప్పుల మధ్య బోనాలను గ్రామ పుర వీధుల గుండా మహిళలు ఊరేగింపుగా ఆలయాల వద్ద కు తీసుకెళ్ళారు. అనంతరం అలయ అవరణలో అన్నధాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంజీవ్, చెన్న రెడ్డి, దత్తు, రాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముఖ్య మహిళా నాయకుల సమావేశం



సంగారెడ్డి నియోజకవర్గము మేజర్ న్యూస్... సంగారెడ్డి పట్టణంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ మహిళా నాయకుల కార్యవర్గ సమావేశం జరిగింది... ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలజగ్గారెడ్డి. హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలని మహిళా కాంగ్రెస్ నాయకులకు సూచించారు. మహిళా కార్యవర్గ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణితో పాటు మెదక్ సిద్దిపేట మహిళా అధ్యక్షురాలు మహిళా నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# దేశ సంస్కృతిపై దాడి వాలెంటైన్స్ డే

- స్వదేశీ విలువల పరిరక్షణకు కృషి
- విదేశీ సంస్కృతిని బహిష్కరిద్దాం
- నకిలీ ప్రేమను వ్యతిరేకించి తీరుతాం
- పుల్వామా అమర జవాన్లకు నివాళి అర్పిస్తాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నకిలీ ప్రేమను ప్రోత్సహించే వాలెంటైన్స్ డే ను అడ్డుకొని తీరుతామని విశ్వహిందూ పరిషత్ , బజరంగ్ దళ్ హెచ్చరించింది. విదేశీ విష సంస్కృతిని విడనాడి భారతీయ విలువలు, సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షిద్దామని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రేమ పేరుతో అశ్లీలతను పెంపొందించి, విదేశీ సంస్కృతిని బలవంతంగా రుద్దుతున్న కార్పోరేట్ శక్తుల కుట్రలకు బలికావద్దని యువతకు సూచించారు. దేశం కోసం.. ధర్మం కోసం పరితపించేలా ప్రతి ఒక్కరూ జాతీయ భావాలు అలవర్చుకోవాలన్నారు. విదేశీ మత్తు వీడి, భారతీయ జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించాలన్నారు. ప్రపంచం మొత్తం భారతీయ సంప్రదాయాన్ని గౌరవిస్తోందని.. కానీ, కార్పొరేట్ దుష్టశక్తులు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు ఈ దేశ సంస్కృతిపై దండయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. విదేశీ శక్తులతో కుమ్మక్కైన కార్పొరేట్ వ్యక్తులు వాలంటైన్స్ డే ను ప్రమోట్ చేస్తూ కోట్లు గడిస్తున్నారని ఆరోపించారు. బజరంగ్ దళ్ ప్రేమకు వ్యతిరేకం కాదని.. ప్రేమ పేరుతో సాగుతున్న విచ్చలవిడితనాన్ని, కల్తీ ప్రేమను వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. సీతారాముల ప్రేమను ఆదర్శంగా తీసుకొని యువత ఆదర్శ జీవితం కొనసాగించాలని వారు సూచించారు. ప్రేమికుల రోజును అడ్డుకుంటామని, పార్కులు.. హోటళ్లు.. విహార స్థలాలు.. రకరకాల ప్రదేశాల్లో సంచరించే కల్తీ ప్రేమికులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రేమ ముసుగులో సాగే తంతును అడ్డుకొని తీరుతామన్నారు. ఇప్పటికే ఈ విషయంలో బజరంగ్ దళ్ విజయం సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా 2019, ఫిబ్రవరి 14 న పుల్వామాలో జరిగిన ఘటన ఆధారంగా ఆ రోజు వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలిగేలా ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 14 అనేది ప్రేమికుల రోజు కాదని.. అమరవీరుల సంస్మరణ దినం అని వారు అభివర్ణించారు.

## మల్లారెడ్డి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 32వ డివిజన్ పరిధిలో రాజీవ్ గృహకల్ప తెలుగు తల్లి విగ్రహం వద్ద మల్లారెడ్డి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ ఛైర్మన్ డా.చామకూర భద్రా రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన మల్లారెడ్డి సేవా ట్రస్ట్ వారికి హాస్పిటల్ యాజమాన్య సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఉచిత వైద్య పరీక్షలను, మందులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంఎస్ బిఆర్ఎస్ బీసీ సెల్ జెనరల్ సెక్రెటరీ దశరథ్, స్థానిక రాజీవ్ గృహకల్ప 31,32,33 డివిజన్ల అధ్యక్షులు బిక్షపతి, అశోక్, ముత్యాలు, మహిళా నాయకులు స్వర్ణ కుమారి, నర్మద, సుకన్య, యువ నాయకులు తొంట చందు, నాయక్, ఆర్ జి కే నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## జేయన్టీయు హెచ్ యూనివర్సిటీ పరిక్షల విభాగాధిపతి ప్రొఫెసర్ అరుణ కుమారి

### అభినందించిన జేయన్టీయు హెచ్ జేఏసీ నేతలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: జేయన్టీయు హెచ్ యూనివర్సిటీ పరిక్షల విభాగాధిపతి ప్రొఫెసర్ అరుణ కుమారి నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా జేయన్టీయు హెచ్ జేఏసీ నేతలు, వివిధ సంఘాల నాయకులు మరియు విద్యార్థులు వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి , పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జేయన్టీయు హెచ్ ఛైర్మన్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన పరీక్షల విభాగాధిపతిగా విద్యార్థులకు సకాలంలో పరిక్షల ఫలితాలు విడుదల చేసి సమాజంలోని అవసరాలకు అనుగుణంగా అధునాతన శాస్త్ర సాంకేతిక విద్య అందించి విద్యారంగంలో గుణాత్మకమైన మార్పుకు కృషి చేయాలి. యూనివర్సిటీలో అనుబంధ కళాశాలల విద్యార్థుల పరీక్షల రెగ్యులేషన్ మరియు క్రెడిట్స్ లాంటి సమస్యలపై సకాలంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలి. మరియు పరిశోధన విద్యార్థులను రిపోర్టులు రావడానికి సంవత్సరం నుండీ మూడు సంవత్సరాల వ్యవధి పడుతుండటంతో అవకాశాలు కోల్పోతున్నారని వివరించారు. కాబట్టి ఈ కార్యక్రమంలో జేయన్టీయు హెచ్ ఛైర్మన్ బొట్ల బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, అంబటి తేజ, దాస్యం విక్రాంత్, బంజారా సంఘం రాష్ట్ర సంఘం అధ్యక్షుడు భాను ప్రకాష్, డి.యస్.ఫ్ సంఘం ఎర్రవల్లి జగన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు



కాప్రా, మేజర్ న్యూస్, బిఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. మంగళవారం ఈసీఐ ఎల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కె. సీతారాం రెడ్డి, కొత్త అంజిరెడ్డి, బొజ్జా రాఘవరెడ్డి, పెద్ది శ్రీనివాస్ గుప్తా, గడ్డం యాదగిరి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కాసుల పోశయ్య గౌడ్ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ లో అధికారాన్ని అనుభవించి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేసిన ధనపాల్ రెడ్డి తిరిగి బిఆర్ఎస్ అధికారం కోల్పోగానే కాంగ్రెస్ లోకి వస్తానంటే చూస్తూ ఎలా ఊరుకుంటామని అన్నారు.. ధనపాల్ రెడ్డిని పార్టీ లోకి తీసుకుంటే పార్టీ కార్యాలయం గాంధీభవన్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు..

## వికాస్ ద కాన్సెప్ట్ స్కూల్ విజయకేతనం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : జెఈఈ మెయిన్స్ మొదటి విభాగంలో విడుదలైన ఫలితాల్లో విజయకేతనం ఎగరేసిన వికాస్ ద కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు. 2024వ సంవత్సరం జెఈఈ మెయిన్స్ మొదటి విభాగంలో విద్యార్థులు అరుణ్ అయ్యప్పన్ (99.95), కమలేష్ (99.49), ఆదిసత్వ (99.09), ఆదిత్య (98.90), అర్చిసింగ్ (98.79), వంశీకృష్ణ (98.38), అబ్దుల్ ముఖీత్ (98.22), సాయి సాతియన్ (95.27), కర్నిమిశ్రీ (95.27), పవిత్ర జైన్ (93.00) పర్సంటేజ్ తో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులకు యాజమాన్యం, అధ్యాపక బృందం సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## సీఐ రాహుల్ దేవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన తోట జస్వంత్ రెడ్డి



అల్వాల్ మేజర్ న్యూస్: అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ ను మంగళవారం సిండికేట్ రైతుల సహకార సంఘ మాజీ ఛైర్మన్ తోట జస్వంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐను శాలువతో సన్మానించి స్వాగతించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. అల్వాల్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, శాంతి భద్ర తల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రజలు కూడా తమ కాలనీలలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకోని తమకు సహకరించాలని కోరారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడులకు



చందానగర్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యసమర యోధులను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు.మంగళవారం స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు జయంతి వేడుకలు చందానగర్ తపస్వీ ఫౌండేషన్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సరోజినాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు, బిస్కట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజిని 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్లోని ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. చివరికి బ్రిటిష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. ఆమె మహాత్మా గాంధీ అనుచరురాలుగా మారింది మరియు తదనంతరం 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. భారతకోకి (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన ఆమె పుట్టిన రోజును 'జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని తెలిపారు. నేటి మహిళా నాయకురాళ్ళు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మహిళా సంపూర్ణ అక్షరాస్యతకు, ఇంటా, బయటా మహిళల భద్రతకు, సంక్షేమానికి, సంపూర్ణ మహిళా సాధికారతకు కృషి చేయడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉమా చంద్రశేఖర్, జిల్ మల్లేష్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, చప్పిడి కృష్ణ యాదవ్, ఆశ్రమ నిర్వాహకురాలు శాంతి తదితరులు పాల్గొన్నారు.

# దళిత విలేకరిపై మట్టి మాఫియా దాడి

- అక్రమ మట్టి తరలింపు వార్త రాసిన విలేకరిపై విచక్షణారహితంగా దాడి
- దాడి చేసి మంచినీళ్లు ఇవ్వని పైశాచికత్వం
- చిత్రహింసలు పెట్టిన మట్టి మాఫియా గ్యాంగ్
- వ్యతిరేక వార్తలు రాసే విలేకరుల అంతూ చూస్తామంటూ...బెదిరింపులు
- మా వెనుక నాయకులు, అధికారుల అండదండ ఉన్నాయని వెకిలి నవ్వులు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో అక్రమ మట్టి తరలింపులకు పాల్పడుతున్న మట్టి మాఫియా గ్యాంగ్ ఓ విలేకరిపై విచక్షణారహితంగా దాడి చేసిన అమానుష సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాధిత విలేకరి ముత్యాల యాదగిరి కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం కలం నిఘా దినపత్రిక లో విలేకరిగా పనిచేస్తున్నాడు. ఈనెల 4వ తేదీన నోట్ల కట్టలవుతున్న మట్టి కుప్పలు అనే శీర్షికతో అక్రమ మట్టి తరలింపుకు సంబంధించిన వార్తను రాశాడు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ కు సంబంధించిన వంతెన నిర్మాణ పనులలో భాగంగా తీస్తున్న మట్టిని అక్రమంగా కొంతమంది రియాల్టర్లు వెంచర్లకు తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ మట్టి వ్యాపారానికి సంబంధించిన వాస్తవాలను తెలుసుకున్న యాదగిరి వార్తను ప్రచురించడంతో వారి దందాకు అడ్డొస్తున్నారనే కారణంతో మంగళవారం మధ్యాహ్నం తిమ్మారెడ్డి పల్లె శివారులో స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్న ముస్త్యాల యాదగిరిని అడ్డుకొని విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో యాదగిరి నడవలేని పరిస్థితిలో కూలబడిపోయాడు. ఎండలో దాహంతో బాధపడుతున్న యాదగిరి నీళ్లు ఇవ్వాల్సిందిగా కోరినా కులం పేరుతో ఇష్టం వచ్చిన బూతు మాటలు తిడుతూ పైశాచిక ఆనందాన్ని అనుభవించారు. మా దందాకు అడ్డు వచ్చే ప్రతి విలేకరిని ఇలాగే దొరకబట్టి కొడతామని, మా వెనక నాయకులు, అధికారులు అండగా ఉన్నారని ఎవరు ఏమి పీకలేరంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. అనంతరం అతడిని వారి ద్విచక్ర వాహనం మీద కూర్చోబెట్టుకొని ఎవరూ లేని ప్రదేశంలోకి తీసుకెళ్లి చంపుతామంటూ హత్యాయత్నానికి పాల్పడగా అందులో ఒకరు, ఇద్దరు వారించి అతనిని తీసుకువచ్చి వెలికట్ట గ్రామ శివారులోని పెట్రోల్ పంపు వద్ద దిగబెట్టి వెళ్ళిపోయారు. తనపై దాడి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు, సహచర జర్నలిస్టులకు తెలపడంతో అందరూ కలిసి యాదగిరి కి అండగా నిలిచి కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్టు యాదగిరి పై జరిగిన దాడిని టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారి తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుపై దాడి చేసిన ప్రతి ఒక్కరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన మండలాధ్యక్షుడి ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తల సమావేశం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన కోడూర్ నాగరాజ్ భారతీయజనతా పార్టీ రాయికోడ్ మండలాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం జరిగింది,ఈ సందర్భంగా సోమవారం నాడు బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో కోడూర్ నాగరాజు మాట్లాడుతూ ఒక సామాన్య బీజేపీ కార్యకర్తగా ఉన్న నన్ను, నాపై ఎంతో నమ్మకంతో మండలాధ్యక్షుడిగా ఎంపిక చేసిన జిల్లా అధ్యకురాలు గోదావరి అంజి రెడ్డి కి, ప్రధాన కార్యదర్శి అనంత్ రావ్ కులకర్ణికి,జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి వెంకటరమణ రెడ్డికి,తోటి మిత్రులకు,శ్రేయోభిలాషులకు,కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ నేను మండలాధ్యక్షుడిగా నా బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ అందరిని కలుపుకొని వెళ్తూ,అందరి సమిష్టి నిర్ణయాలతో,చిన్నాపెద్దా అని తారతమ్యం లేకుండా అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ ఏ చిన్న సమస్య ఉన్న అందరూ కూర్చుని చర్చించి పరిష్కరించుకుందామని సూచిస్తూ,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధిష్టానం జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఎవ్వరిని ప్రకటించిన వారి గెలుపుకోసం ప్రధానమంత్రి

# బీజేపీ మండల అధ్యక్షునిగా ఓంకార్ యాదవ్



న్యాల్ కల్, మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండల బిజెపి అధ్యక్షుడిగా మండలంలోని వడ్డీ గ్రామానికి చెందిన ఓంకార్ యాదవ్ ను నియమించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను పాటి గుర్తించి పదవులను కట్టబెడుతుందన్నారు. అందుకు తనపై నమ్మకంతో న్యాల్కల్ మండల బిజెపి అధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపే దానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డికి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్ కి ఓంకార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# శ్రీ వెంకటేశ్వర హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవ

## – పాల్గొన్న రఘునందన్ రావు మరియు పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని బాలాజీ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవ మహోత్సవంలో దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు గారు పాల్గొని ప్రతేక పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఆలయ కమిటీ వారు రఘునందన్ రావుని శాలువాతో ఘనంగా సన్మానిచారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు గారు, పంజా విజయ్ కుమార్, ఆలయకమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్, విజయ్ శేఖర్, మధుసూధన్, శివ కుమార్, వెంకట్, శ్రీనివాస్, బీజేపీ నాయకులు న్. శ్రీనివాస్, తిర్మల్, ప్రభాకర్, నక్కల శ్రీనివాస్, కొండాపురం లక్ష్మణ్, యాదన్న, తాలెల్మ రాము, మరియు ఆలయకమిటీ వారు పాల్గొన్నారు.

# నల్లగొండ సభకు తరలిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



పెద్ద శంకరంపేట్.మేజర్ న్యూస్ : నల్లగొండలో జరుగుతున్న బి.ఆర్.ఎస్ చలో నల్లగొండ బహిరంగ సభకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.. పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో నల్లగొండ తరలి వెళ్లారు.. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్ కుంట్ల రాములు.. శంకర్ గౌడ్ రాజేశ్వర్.. ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు..

# నలగొండ సభకు భారీగా తరలి వెళ్లిన గులాబీ పార్టీ శ్రేణులు




జిన్నారం మేజర్ న్యూస్:కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా మేనేజ్మెంట్ బోర్డ్ కె ఆర్ యం బి కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేఖ వైఖరిని ఖండిస్తూ జరిగే భారీ బహిరంగ సభకు జిన్నారం మండలం నుండి బి ఆర్ ఎస్ నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ సీఎం, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారీ బహిరంగ సభకు జిన్నారం మండలం నుండి శాసనసభ్యులు గూడెం మైహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు భారీ కాన్వాయ్ తో బస్సులో నల్గొండ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్, నాయకోటి భీంరావ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.